REG. No. M. 2185 REG No N 45

The First Telugu Bi-weekly in Andra Desa, The only Telugu News Paper for H. E. H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కన్

1•3116•

GOLAKONDA PATRIKA HYDERABAD Dn

సంపుటము ౫ | ప్రమోదూతనామ సంవత్సర పుష్య బ|| ౩ బుధవారము 7-1-31 | సంచిక ౬౫

మహమ్మదలీ నా॥ స్వర్గీయులైరి

సహకారోద్యమమహిమ

సర్ డానియలు హామిల్టన్‌గారి ప్రయత్నము

జనులలో దివాని దావాలు, ఫౌజ్దారి తగాదాలులేవు సాహుకారులు అంతర్ధానమైరి

కలకత్తా సమీపములో నున్న నొక యెస్టేటునందు సహకారోద్యమముచే కలిగిన ఫలితము

కలకత్తాకు దక్షిణముగా 50 మైళ్ల దూరములో సుందర్బను అను యెస్టేటు గలదు ఇదంతయు అడవులతో నిండియుండెను సుమారు 25 వేల యకరముల వైశాల్యముగల యెస్టేటు సర్ డానియలు హామిల్టనుగారు యీ యెస్టేటును అంతను సాగుబడిలోనికి తెచ్చి జననివాసయోగ్యముగాచేసి అచటి యెస్టేటు ప్రజల యోగక్షేమములకు శ్రద్ధవహించుచున్నారు. వీరు జననివాసయోగ్యముగా నైన ప్రదేశము తయు 'అనాద్' అని పిలువబడుచున్నది. ఇచట వరిపంటయే ముఖ్యమైన పంటగా నున్నది ఇచట పండెడి పంటలన్నియును కలకత్తా రేవునుద్వారా ఎగుమతి యగుచున్నవి. ఇప్పటివరకు నైరోగ్యములో అభివృద్ధి వర్షములు హిందువులుగుదు లేదు. ప్రజలందరును వ్యవసాయమే వృత్తిగా జీవించుచున్నారు.

ఈ యెస్టేటులో సహకార పరపతి సంఘములు అత్యద్భుతముగా పనిచేయుచున్నవి చుట్టుప్రక్కలనున్న జమీందారీలలోనికి యీ యెస్టేటు చేర్చుకోబడుటకు ఆరంభింపబడిన దినములలో సర్ డానియలుగారు ఇచట సహకార సంఘములను నెలకొల్పిరి కొలది సంవత్సరములలోనే ఇచట సహకార సంఘములు వృద్ధియై పెంపొందెను. అందువలన ఇచటనున్న మార్వాడీ సాహుకారులు అంతర్ధానమైరి. సహకార సంఘముల చట్టము కొరకై సర్ డేనియలుగారు శాసనసభలో కృషిచేసి సదరు చట్టమునకు మూలకర్తలైయుండిరి. మొట్టమొదట 1916 సంవత్సరములో రు 500 లు పెట్టుబడితో 15 మంది సభ్యులతో సహకారసంఘము ప్రారంభింపబడెను. 1930 సంవత్సరములో 606 సభ్యులు చేర్పడిరి. మూలనిధి రు 6,794 వరకు ఏర్పడెను. అప్పులు మొత్తము మనుష్యుల రొక్కరూపముగా గాక ధాన్యరూపముగానే యిచ్చుచున్నది

ప్రజలు తమ ధాన్యమును తక్కువ వెలలకై మధ్యవర్తులకు అమ్ముటకు బదులుగా సహకార సంఘముగా ఏర్పడి తామే కలకత్తా ఓడరేవులకు సరాసరి ఎగుమతి చేయుచున్నారు. తమకు కావలసిన వస్తువులనుగూడ తమ సహకార సంఘముల ద్వారా స్వల్పవెలలకు తెప్పించుచున్నారు. ఒక రైసుమిల్లునుగూడ సహకార సంఘము తరపున స్థాపించిరి. ప్రజలలో ప్రతివారును బ్యాంకులోనే పైకము నిల్వచేసికొను నలవాటు కలిగి తాము పైకము చెల్లించవలసి వచ్చినపుడెల్లను బ్యాంకు హుండీలద్వారానే చెల్లించుచున్నారు.

గ్రామములలో పంచాయితీలు ఏర్పడి వ్యవహారపు తగాదాలను తమలో తామే పరిష్కరించుకొనుచున్నారు. ఫౌజ్దారి వ్యాజ్యములుగాని, దివానీ వ్యాజ్యములుగాని యీ యెస్టేటు అంతటియందును లేనేలేవు. సర్ డానియేలు హామిల్టనుగారు ఇచటి పరపతి సంఘముల యభివృద్ధిని ప్రభావమునుగూర్చి పత్రికలలో ప్రకటించుటకై పత్రికా ప్రతినిధులను ఆహ్వానించి యీ యెస్టేటులో తాము నెలకొల్పిన యీ సంఘముల నన్నింటిని చూపించి వివరముగా విషయములను బోధపరచిరి.

నిజాంప్రభువు

షష్ఠిపూర్త్యుత్సవ సంచిక

విషయసూచిక

చిత్రపటములు

౧ విహారదంపతులు ౨ నిజాంప్రభువు 3 నిజాంరాష్ట్ర భూపటము.

ప్రతిఆంధ్రుడు తప్పక చదువవలసిన విషయములెన్నియో గలవు. వెల ౦–౪– లు మాత్రమే. ౫ అణాలు టప్పాచీట్లు పంపిన బుక్కుపోస్టుగా పంపబడును.

గోలకొండపత్రిక, తూర్పుబజారు, హైదరాబాదు

సత్యాగ్రహ వార్తలు

లక్నో అరెస్టులు

లక్నో నగరమున స్వాతంత్ర్య దినోత్సవమునాడు జాతీయ పతాక మెగురవేయుటకు ప్రయత్నించగా ఇద్దరు నాయకులను విదేశ వస్త్ర దుకాణముల వద్ద పికెటింగు చేసి నందుకు ౧౨ మంది వాలంటీర్లను, జనవరి ౧౨ వ తేదిన అరెస్టు చేయబడిరి ఇదట [illegible] గరువారమునాడు ౧౮౭ మంది నిర్బంధింపబడిరి.

ముజఫ్ఫరు పూరులో ౩౦౦ మంది అరెస్టు

ముజఫ్ఫరు పూర (పాట్నా డివిజను) లో స్వతంత్ర దినోత్సవ సందర్భమున ౩౦౦ మంది అరెస్టు చేయబడిరని తెలియుచున్నది.

కమలా నెహ్రూగారికి శిక్ష

అలహాబాదు నగరమున జనవరి ౮ వ తేదిన కమలా నెహ్రూగారికి [illegible] క్రిందను ఆరు మాసముల [illegible] శిక్ష విధింపబడెను.

పంజాబీ పిరుకు

౨౬ వ తేదిన జిల్లాలో [illegible] పంజాబీ [illegible] జనవరి [illegible] తేదిన ఊరేగింపుతో [illegible] ఊరేగింపు [illegible] ౫ గంటలు [illegible] ౫ గంటలకు వారు [illegible] ౬౦౦౦ మంది [illegible] ఊరేగింపుతో వచ్చిరి.

[illegible] గాంధీ [illegible] ప్రకటించిరి [illegible]

బార్డోలి ముసల్మానుల నిశ్చయము

[illegible] భూములను [illegible] బార్డోలి [illegible] గ్రామమునందలి మహమ్మదీయులు తీర్మానించు కొనిరి.

ఉప్పు సత్యాగ్రహము

[illegible] (సూరతు జిల్లా) ప్రజలు మరల ఉప్పు సత్యాగ్రహమును ప్రారంభించినారు ఉప్పుతీసి వారిని [illegible] బహిరంగముగా యుండినవరకు ఉప్పు చట్టమును [illegible] ఈ గ్రామములో స్త్రీలు [illegible] ఉప్పు చట్టమును ఉల్లంఘించిరి.

కరపత్రములను పంచినందున శిక్షలు

బొంబాయిలో డిసెంబరు ౩౧ వ తేదిన కరపత్రము పంచినందుకు అరెస్టు చేయబడిన ౫ గురికి జనవరి [illegible] తేది [illegible] నెలల కఠిన శిక్ష విధింపబడెను.

బెంగాలు అరెస్టుల సంఖ్య

[illegible] తేది నుండి [illegible] తేది వరకు [illegible] సత్యాగ్రహములను [illegible] సత్యాగ్రహోద్యమము [illegible] అరెస్టు చేయబడిరి.

రౌండు టేబిలు సభా వార్తలు

చక్రవర్తి సందేశము

నూతన సంవత్సర సందేశమునందు చక్రవర్తి సార్వభౌముడు రౌండు టేబిల్ సభవలన సంతృప్తికరములగు ఫలితములు కలుగగలవని ఆశించుచున్నామని దెలిపిరి.

నిమ్నజాతుల అధికారము

క్రీనివాసన్, అంబేద్కరు, గార్లు నిమ్నజాతుల హక్కులగూర్చి అల్పసంఖ్యాకుల ఉపసంఘమునకొక మెమొరాండము నిచ్చిరి ఇదు [illegible] నిమ్నజాతులకు ఇతర పౌరులందరితో సమానహక్కులుండవలయునని సూచించిరి.

ఎన్నికల వర్గము, సరిహద్దు రాష్ట్రముల ఉపసంఘము

ఈ రెండు ఉపసంఘముల వారు జనవరి ౨ వ తేదిలో తమ కార్యక్రమమును ముగించిరి ఎన్నిక వర్గముల ఉపసంఘము వారు వెంటనే ఓటర్ల సంఖ్యను హెచ్చించవలయు ననియు దీనికై ప్రత్యేక ప్రవీణుల సంఘమును నియమించవలయు ననియు, సూచించిరి సరిహద్దు రాష్ట్ర ఉపసంఘమువారు సరిహద్దు నందున్న ౫ జిల్లాలను ప్రత్యేక రాష్ట్రముగా జేసి ఒక గవర్నరును నియమించవలయు ననియు, అడవి జాతుల సంబంధము మాత్రము కేంద్ర ప్రభుత్వము క్రిందనుండవలయు ననియు, ౫౦ మంది అధికార అనధికార సభ్యులుగల శాసనసభ నుండవలయు ననియు, సూచించిరి.

అల్పసంఖ్యాకుల ఉపసంఘము

క్రైస్తవులకు, పార్సీలకును, యూరోపియనులకును, ప్రత్యేక రక్షణ యవసరమని ఆయా ప్రతినిధులు సూచించిరి దీనిపై ఈసంఘమువారు [illegible] మెక్డొనాల్డు గారు ఉల్ప సంఖ్యాకుల అధికారములను గూర్చి ఏకాభిప్రాయము కలుగు అవకాశములు కనబడుటలేదని చెప్పిరి. ఈ సంఘ సమావేశము జనవరి ౬ వ తేదిన జరుగుననియు, తెలిపిరి.

అటవీ సత్యాగ్రహము

[illegible] (అంకోలా సి పి) [illegible] ౬౦ మంది జనవరి ౨ వ తేదిన అటవీ [illegible] పోలీసు [illegible] కలిగించలేదు.

కార్డీకరుగారి కేసు

హిందూస్థాను సేవాదళ కార్యదర్శియగు ఎన్ ఎస్ హార్డీకరుగారి కేసు జనవరి ౨ వ తేది బొంబాయి రాజధాని ప్రధాన మెజస్ట్రేటు గారి వద్ద జరిగెను. వీరిపై [illegible] నేరము [illegible] తేదిన [illegible] జైలు లో నుంచవలయు ననియు మెజస్ట్రేటు గారాజ్ఞాపించిరి.

వాక్స్వాతంత్ర్యము

[illegible] విజారాబాదు [illegible] జైలునుండి విడుదల చేయబడిరి [illegible] ౩౦ నవంబరు ౩ వ తేదిని అరెస్టు చేయబడిరి.

ప్రతినిధుల నిరాశ

రౌండు టేబిలు సభయందు పాల్గొనిన భారతీయ ప్రతినిధులకు సభా చర్యలవలన నిరాశ కలుగుచున్నదట కేంద్ర ప్రభుత్వమునందు బాధ్యత నొసంగుటకు కన్సర్వేటివ్, లిబరల్ పక్షములవారు అంగీకరించుట లేదట కేంద్ర ప్రభుత్వమునందు బాధ్యత నొసంగుట ముఖ్యమైనదని నేషను పత్రిక వ్రాయుచున్నది.

ఫెడరలు స్ట్రక్చరు కమిటీ

రాజ్యాంగ విధాన నిర్మాణము గూర్చి సూచించుటకేర్పడిన ఉపసంఘము సమావేశమున [illegible] జనవరి ౨ వ తేదిన జరిగెను సమాఖ్య ప్రభుత్వ కార్యనిర్వాహక సభా స్వరూపమును గూర్చి చర్చ జరిగెను. సమాఖ్య ప్రభుత్వమునకు రెండు శాసన సభలుండవలయుననియు పై సభకు పరోక్షముగను, క్రింది సభకు ప్రత్యక్షముగను, ఎన్నికలు జరుగవలయుననియు, సభ్యులలో అధిక సంఖ్యాకులు దెలిపిరి. [illegible] హక్కులను భారతీయులు [illegible] భారతదేశమునకు [illegible] భారతీయులను సంతృప్తి పొందించుటకు వీలైనంత హెచ్చుగాను స్వాతంత్ర్యము నొసగవలయునని కోరుచున్నామనిరి. [illegible] సంబంధము, సైన్యము, సార్వభౌముని పక్షమునందు [illegible] మంత్రుల వశమునుండవలయుననియు [illegible] ఈ ఉపసంఘము నివేదిక జనవరి [illegible] తేదిన సిద్ధపరుచబడుననియు, ౧౨ వ తేదిన చర్చలు జరుగుననియు తెలియుచున్నది.

మహాత్ముని విడుదల చేయవలయును

మహారాజా అలెగ్జాండరు గారి సూచన

యువజనులను ప్రోత్సహించుటకు గాంధీగారు ప్రభుత్వమునకు సహాయము చేయగలరు

[illegible] టైమ్సు పత్రికయందు ఇట్లు వ్రాయుచున్నారు —

భారతీయులు [illegible] [illegible] గాంధీగారు [illegible] రౌండు టేబిలు [illegible] భారత [illegible] గాంధీగారు ప్రభుత్వ [illegible] గాంధీగారు [illegible] భారత [illegible] గాంధీగారిని [illegible] విడుదల చేయవలెను, [illegible] రౌండు టేబిల్ సభలో [illegible] గాంధీగారి [illegible] గాంధీగారితో సంప్రదింపవలెను.

గోలకొండపత్రిక
ప్రమాదూతనామ సం॥ర పుష్య బ॥౧
బుధవారము

శ్రీ శే మౌలానా గారు

భారతదేశ నాయక మణియును, భారత మాత గాస్యశృంఖల విచ్ఛేదనాభిలాషియును నగు మౌలానా మహమ్మదలీగారు ఆదివారము నాడు ఉదయము తొమ్మిది గంటలకు లండనులో గిరముగా మరణించిరని తెలుపుటకు చింతయు చింతిలుచున్నాము. వీరు మరణముచే భారతమాతకు తీరని దుఃఖము నాటిల్లినది. వీరు క్రీ. శ 1872 సంవత్సరమున రాంపూరులో జన్మించిరి. వీరు అలీగఢు విశ్వవిద్యాలయమున విద్యాభ్యాసము చేసి బి ఏ పట్టమును బొందిరి. పిదప కొన్ని సంవత్సరములు ప్రభుత్వోద్యోగమును, ఆంగ్ల ఉర్దూ పత్రికల సంపాదక భారమును కడుంగడు సమర్థతతో నిర్వహించి ప్రజాభిమానమునకు పాత్రులైరి. క్రీ. శ. 1911 నుండియు వీరు రాజకీయ రంగమున ప్రవేశించి ప్రభుత్వాగ్రహమునకు గురియై పలువిధములగు కష్టములననుభవించిరి. వీరు కాకినాడలో జరిగిన దేశీయ మహాసభకు అధ్యక్షులై ఇచ్చిన సన్నియోజనకార్యములొనర్చిరి. క్రీ. శ. ౧౯౨౦ సం మొదలు సహాయనిరాకరణోద్యమమున పాల్గొనిరి. అప్పటినుండియు వీరు వ్యాధిగ్రస్తులైయుండిరి. ఈ వ్యాధి తోడసేల డనలో జరుగు చున్న రౌండు టేబిలు సమావేశమునకు వెడలిరి.

మహమ్మదలీగారు దేశము కొఱకు తమ ప్రాణములనర్పించిన వీరులు. వీరి దేశసేవయు స్వజాతిపై ప్రేమయు ప్రశంసనీయమైనది. వీరు రౌండు టేబిలు సభా ప్రారంభమగుసమయమున "నేను భారతదేశమున పునర్దర్శనము చేయుదునా. నా భారతమాతకు స్వాతంత్ర్యమును కట్టకొనక తీసికొనిపోయెదను, ఒకవేళ ఈ నా కోరిక నెరవేర జాలకున్నచో ఇచట నేను మృతి నొందెదను" అని పలికిన పలుకులే వీరి వీరత్వమునకు తార్కాణములు. తుదకు వీరు తాము పలికిన పలుకులు సార్థకము చేసిరి. హిందూ ముసల్మానుల యైక్యత కలిగించుటకై యిదివరకు వారెట్లు ప్రయత్నించిరో మొన్ననే వారు నుడివిన, "నేను చావక బ్రతికియున్నచో హిందువులకు ముసల్మానులకు స్నేహము కలిగించుటకై ప్రయత్నించెదను" వాక్యములే నిదర్శనములు. భారతదేశ దాస్య విముక్తికై బలియైన వీరు భారత దేశీయులకు పూజ్యులు. దీని ఫలితము ముందు లభించకపోదు. హిందూదేశమునకు స్వాతంత్ర్యము నార్జించి పెట్టుటకును, సోదరుల దారిద్ర్యమును బాపుటకును సంతోషముతోడను, స్వార్థత్యాగముతోడను బలియైన మహమ్మదలీగారి ఆత్మకు శాంతిని స్వేచ్ఛను కలిగించుట పాలకులకు భావ్యమైయున్నది. హిందూ దేశపు మంత్రులగు జకరియా జెక్ గారు వీరి మరణమునకు చింతించుచు మహమ్మదలీగారు దేశభక్తాగ్రగణ్యులనియు పరదేశమున మరణించిన విగత భర్తృకయైన వారి సతీమణికిని బంధువులకును సాను

భూతిని తెలుపుచున్నామనియు వ్రుడ్డించిరి. కాని విగత భర్తృకయైన భారతమాతను విగత నాయకమైన భారత ప్రజకును సానుభూతి తెలుపుచు వారిదుఃఖమును ఉపశమింపజేసెదమని పలికి యుండుటయో సమంజసమై యుండుటయేకాక దుఃఖనిమగ్నులై యున్న భారతీయులకుపశమనము కలిగియుండెడిది. ఇకనైనను బ్రిటిషు వారి వైఖరి మారి భారతదేశమునకు స్వాతంత్ర్యము నిడి చూడగ! తమ ప్రాణమును భారతదేశముకై సమర్పించిన వీరులగు మహమ్మదలీ గారి ఆత్మకు పరమేశ్వరుడు శాంతి నొసగుగాక!

గష్తీలు రద్దు చేయకూడదా!

గత ఆదివారమునాడు నవాబు బహదూరు జంగు బహదూరు యాజమాన్యమున జరిగిన బహిరంగ సభాచర్యను స్థలాంతరమున ప్రకటించి యున్నాము. దీనిని గాంచినవారికి ముఖ్యముగ రెండు విషయములు గన్పట్టకపోవు. ఒకటి ఈ సభ మొదటి దినమున చేయబడుచున్నదో ప్రకటింపబడలేదు రెండవ ఈ సభయందు పాల్గొనిన వారిలో బాదాపు యెడల గతియే ముఖ్యవిషయముగ దలంచినట్టి ముసల్మాను సోదరులు. ప్రతి వ్యక్తికి మతాభిమానముండవలయును. కాని అతి ప్రబలవర్గమేతే యున్నట్లు హద్దుకు మించరాదు ఈ సభవారు సూచించినట్లు మే ము పూర్వమువలె మతశాఖయందు సదరుల్ సుదూరు (మతశాఖామంత్రి) ను, హైకోర్టునందును, శాసన సభయందును, ముఫ్తీలను (మతశాసనములను చేయు అధికారులు) నియమించుటకై కోరెదము. కాని మతమునకును రాజకీయములకును, ఎంతయో దూరముగ సంచరించుచున్న ఈ కాలమున ఇట్టి అధికారుల అవసరము కలదాయనియు, ఒక వేళ ఇస్లాంమత సంబంధమట్టి యాశ్యక సున్నను, ఈ రాష్ట్రమునందలి అల్పసంఖ్యాకులగు హిందువులగూర్చి అట్టికన్నరెడీ పలు అవసరముండదాయనియు, మాకు సందేహముగ నున్నది. దయాళువులగు ప్రభుత్వమువారిది దృష్టియందుంచుకొనియే కాజీలు ఈ యధికారులను తగ్గించియుండవచ్చును.

ఈ బహిరంగసభయందు తీర్మానింపబడినట్లు అన్ని విధములైన విద్యాసంస్థలయందు మతవిద్య గఱపుట ముఖ్యమే. కాని ముసల్మాను విద్యార్థులకు—సునీ, శాఖకు జెందినవారికి మాత్రమే— అన్ని తరగతులయందు మతవిద్య నిర్బంధముగ నేర్పించినంతమాత్రమున లాభముండజాలదు. విద్యాశాఖవారు మతవిద్యయే నేర్పదలచిన హిందూ, ముసల్మాను విద్యార్థులకు మతవిద్య గఱపు యేర్పాటు చేయవలయును. ఇట్లు యేర్పాట్లు చేయుట వ్యయప్రయాసములతో కూడుకొనినదని తలంచిన మతవిద్య గఱపుట ఆయా మతసంస్థలకే విడచిపెట్టుట శ్రేయస్కరము.

ఈ సభయందు ముఖ్యముగ బహిరంగసభల గష్తీగూర్చి చెప్పబడిన విషయము మాకు చిత్రముగ గన్పట్టుచున్నది. అధ్యక్ష మహాశయులు సూచించిన, "ఎప్పుడైనను ఈ గష్తీవలన ఎట్టి కష్టములు కలుగలేదు," అను వాక్యము మాయీ అభిప్రాయమును ఇంకను బలము కలిగించినది. ఇటీవల వర్ధనీ థియేటరునందు ఈ గష్తీని రద్దు చేయుటకు ప్రభుత్వమువారికి విన్నవించుటకై గాను జరిగిన సభకు అధ్యక్షులవారు దయచేయుటకు శ్రమపడి యుండిన వారెట్లు దును ఇటి వాక్యమును నుడువకుండెడివారే. వారి

కి తమ అభిప్రాయములను మార్చుకొన వలసి యుండెడిదే. దేశమునందు విద్య తక్కువగ నున్నప్పుడు ప్రజలకు వాక్స్వాతంత్ర్యమున్నచో అపాయకరమని నొక వక్తనుడివెను. వాక్ప్రబంధనముండిన విద్యాప్రచారమే యెట్లు కలుగుటకు వీలగునో, "నా అనుమతిపొంది మాట్లాడుము" అనుటచే ప్రజలు తమ అభిప్రాయములను వెల్లడించుటకే కాని, ప్రభుత్వము వారు ప్రజల అభిప్రాయము గ్రహించుటకే కాని ఎంతవరకు వీలగునో, ఎటువంటి గజాలనట్టి విద్యాధికునిగూర్చి మాకు విచారము గనున్నది.

మహాత్మ హమీదొద్దీన్ సా॥ సూచించినట్లు దేశీయులు తమ దృష్టిని వ్యవసాయము, వాణిజ్యము పరిశ్రమలపై కేంద్రీకరించవలసి యున్న మాటనిజమేకాని అందువలనను రాజకీయవిషయములకు స్వస్తి చెప్పుటకు వీలులేదు. ప్రతి విషయమునకు రాజకీయములతో సన్నిహిత సంబంధము గలదు ఉదాహరణార్థము పరిశ్రమలను దీసికొనుడు. దేశీయ పరిశ్రమ లభివృద్ధిపరచుటకు స్వదేశమునందు ఆయా వస్తువులను తయారుచేయుటయేగాక ఇతర దేశముల వస్తువుల దిగుమతి కాకుండ నాపవలసియుండును. ఇటి ప్రయత్నమునకు పూనుకొనిన ఇది రాజకీయముగ పరిగణింపబడును. బ్రిటిష్ ఇండియా వారిప్పుడు కోరుచున్నది ముఖ్యముగ ఆర్థిక స్వాతంత్ర్యమే. కాని ఏ ఆర్థికసమస్య విషయములకు రాజకీయ సమస్యలెట్లు ఆటంకముగ నున్నవో మనము చూచుటలేదా? వ్యవసాయిక పారిశ్రామిక విషయములే ఈ రాష్ట్రమువారికి ముఖ్యమని తలంచినను, స్వదేశ ప్రభువుల పరిపాలనమున చల్లగ బ్రతుకుచున్నాము కావున రాజకీయములతో అవసరము లేదని భావించినను రాజకీయేతర విషయక సభలగూర్చికూడ నిర్బంధముండనేల? కనుక ఈ సభవారు ఇంతకు పూర్వము కసభయందు బహిరంగసభల గష్తీని రద్దుచేయవలయునని కోరినందున దానికి వ్యతిరేకముగ ఆ గష్తీని మంచి కట్టుబాటులతో అమలులో నుంచవలయునని ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నట్లు తోచుచున్నదేకాని నిజముగా దేశమునకు దానివలన లాభమా నష్టమా యని యూహించినట్లు కానరాదు. ఈ సభవారి అభిప్రాయములు సంకుచితములైనవని చెప్పుటకు ఇంతకన్న వేరొక నిదర్శనమవసరము లేదు. ఇటి అభిప్రాయముల కెంతవరకు విలువయుండునో కాలమే చెప్పగలదు.

వి. పి. వస్తువులపై డెమరేజి

మహారాష్ట్ర వాణిజ్యసంఘ కార్యదర్శిగారు పోస్టాఫీసుల డైరెక్టరు జనరలుగారికి వి. పి వస్తువులపై డెమరేజి పుచ్చుకొనుట గూర్చి వివరము తెల్పుచు లేఖ వ్రాసిరి.—

వి. పి వస్తువులను గూర్చి మార్పుచేసిన నిబంధనలు చిన్న వర్తకుల కెక్కువగ నష్టము కలిగించును. వారి యొక్క వ్యాపారము వి పి వ్యాపారముపైనే ఆధారపడియుండును ప్రస్తుతము వ్యాపారము సన్నగిల్లి ధరలు తగ్గిపోయిన యీరోజులలో నష్టమెక్కువగ నుండును మరియు వస్తువు పనిమీద కొందరు రోజుల బయట ఊరికి పోయినచో, ఆరోజులలోనే యింటికి వచ్చిన వస్తువు తెలియకనే జరిగిన పొరపాటునకు నష్టపరిహారముగ డెమరేజి చెల్లించుకొనవలసి యుండును. వి పి పద్ధతి వర్తకుల సహాయముకొరకు ఉద్దేశింపబడినది. ఇప్పుడా వర్తకులకే యెక్కువ నష్టము కలుగును. వి. పి. వస్తువులు మూడు రోజులలోపున తీసుకొనవలెనని ౩ రోజులే గడువొసంగుట చాలదు ఇదివరకున్న ౧౦ రోజుల గడువు చాల సదుపాయముగ నుండెను. మూడురోజులు దాటినపిదప దినమునకు ౧ అణా అచొప్పున డెమరేజి విధించుట చాలకష్టము. అది చాల యెక్కువైనది. చిన్న వర్తకులకు యొక్కువ నష్టము.

గ్రంథ విమర్శనము

శ్రీ ముకుంద శతకము } వెల ౦-౨-౦
గజదొంగ వైరాగ్యము } „ ౦-౫-౦

గ్రంథకర్త వెలగల సుబ్బారెడ్డిగారి కృతము శ్రీ వేణుగోపాల భక్తలీలావ్యాకల వారి గ్రంథ నిలయము మామిడాడ, పశ్చిమ గోదావరి జిల్లా

ఇందు మొదటిది సీసపద్య శతకము రెండవది చిన్న నాటకము భాష స్వచ్ఛముగాను ఛందోభంగములు లేకుండ రచించబడెను భక్తి నీతి వైరాగ్యములు ప్రతిపాదింపబడినవి

[illegible] దొంగలు అనగా దొంగ ఒక జారిణి ప్రోత్సాహమున రాజుగారి భవనమునకు కన్నము వేసి అంతఃపురమున ప్రవేశించి [illegible] రాజనందనులు [illegible] కుమారిని తన కూతురు పెండ్లి [illegible] వచ్చెను తెల్లవారి యుదయమున మొదట కనబడు భిక్షువునకిచ్చి పెండ్లిచేసి అల్లునకు రాజ్యము ధారపోయుటకు [illegible] కన్యక [illegible] తెల్లవారేవరకు భిక్షువేషమును వేసుకొని [illegible] సంకీర్తనము చేయుచు రాజభవనము కనిపెట్టుచు [illegible] [illegible] సంగీతము [illegible] ఉండలేకయుండి [illegible] మహా [illegible] కన్యను వైరాగ్యము [illegible] వివాహ సంబంధము నిరాకరించు [illegible] సంచరించుచు గొప్ప భగవద్భక్తుడగును

ఈ నాటకము [illegible] భక్తుడయిన కన్యకకు శ్రీరాముని [illegible] శ్రీ ఆంజనేయులవారు దర్శనమిచ్చినట్లు [illegible] కల్పన [illegible] బ్రాహ్మణులకై [illegible] బ్రాహ్మణ [illegible] శ్రీ ఆంజనేయులవారి [illegible] ఆంజనేయులవారు [illegible] ఆధునికకల్పన [illegible]

పంజాబుకుట్రకేసు

ముద్దాయియగు యజపాల్యుని దంతము

జనవరి ౩ తేదిన పంజాబుకుట్రకేసులో పబ్లిక్ప్రాసిక్యూటరు జ్వాలప్రసాదు గారు తమవాదన ప్రారంభించిరి వారిట్లు తెలిపిరి —

ఈదేశము లో కుట్రనేరములు మొట్టమొదట 1905 సంవత్సరములో బెంగాలునందు తలయెత్తెను అప్పుడు అరవింద ఘోషుగారును ఆయనసోదరుడును విచారణ చేయబడిరి అటుపిమ్మట అనేక కుట్రకేసులు విచారణచేయబడెను కాకోరి కుటకేసులు లాహోరుకుట్రకేసు మున్నగునవి జరిగెను ఈకుట్రకేసులో యజపాలు అనునతడొక ముద్దాయి వెనుకటి కుట్రకేసులో గూడనితడు ముద్దాయిగానుండెనుఇప్పుడితడుపారిపోయి యున్నాడు ఇంద్రపాలుఅనునతడుయి కేసులోఅప్రూవరుగానున్నాడు కనుక ౦ తనిసాక్ష్యమును నమ్మవలసియున్నది ఈ కేసులో మొత్తము ౯ గురు అప్రూవరు లున్నారు హార్డింజిప్రభువుపై బాంబుప్రయోగము చేయబడి నప్పటినుండియు జరిగిన కుట్రకేసు లన్నిటిలో నుఇంద్రపాలు జోక్యము కలిగియున్నాడు ఇంద్రపాలును విప్లవకారునిగ యశపాలు తర్ఫీదుచేసెను వైస్రాయిగారి రైలుబండిక్రిందబాంబును పెట్టి అది ప్రేలుటకై జానకీనాథునకై రాలనఎలెక్ట్రిక్ బాటరీలతో దూరప్రదేశమందు తగిలించి కట్టుదిట్టములు చేసిరి కాని వీరిప్రయత్నములు విఫలమయ్యెను ఇందులో యశపాలు హన్సరాజ్ ఇంద్రపాలు పనిచేసిరి హాన్సరాజు తిరిగి ౭౦ బాంబుల తయారుజేసెను నదియొడ్డున బాంబులను తయారుచేయుచుండగగా భగవతిచరణు మరణించెనుమదనగోపాలు అను అప్రూవరుగూడ ముఖ్యముగా వదగినవాడె ఇతడు అమృతసరునివాసి ఇతడుపంజాబు లో ౨) దేశ ములందు బాంబులనుతయారుచేసెను

ధర్మశాస్త్రముల నిఘంటువు పదములు

నేటి కాలమున న్యాయస్థానములలో నుపయోగించు పదములు తీర్మానములు మున్నగునవి విశేషముగా ధర్మశాస్త్రములలో చర్చింపబడినవి, భాషాభిమానులకు అట్టి పదములెవ్వియో తెలిసికొనుటకు అభిరుచి యుండును. కావున నా పదములను సంస్కృతము మాసి వానికి నేడు ఇంగ్లీషులో ఉరుదూలో పర్యాయ పదములేమి వాడుదురో చూపుదును.

సంస్కృతము లేక తెనుగు	ఉరుదూ	ఇంగ్లీషు
ఖిల	బంజర్	Fallow
అవిచ్ఛిన్న భోగ	ఖ్వాదేకీజా	Long Possession]
ఆగమ	ఖబ్జా	Possession
గ్రామణి	పటేలు	Patel
కుసీద	సూద్	Interest

ఈ కుసీద పదము కుత్సితో అను దానినుండి వచ్చినది నర్థమును (కుత్సితముతో) దుర్మార్గముతో వడ్డీని తీసుకొనుచుండె కాన కుసీద” పదము ఏర్పడెను వడ్డీ అను నది మాడ వృద్ధి అను దానికి వికృతి

సంస్కృతము లేక తెనుగు	ఉరుదూ	ఇంగ్లీషు
ఉద్ధార (ఉద్ధర)	[ఉధార] ఖాతి	Debt
మూల	అసల్	Principal
ఆధి	అమానత్	Deposit
బంధక	జమానత్	Bond
భోగ్య		usufructuary]
ప్రతిభూ	జామిన్	Surety
లగ్నక		Bail
వాదము	మొకద్దమా	Suit
న్యవహారము }		Pension
నిబంధ	పతీఫా	
గోష్ఠిజన	అంజుమన్	Committee-
సత్యంకార	బయానా	Earnest money
శుల్కస్థానము	కస్టంకచేరి	customsoffice
తర	ఘాటు	Ferry
గణము } శ్రేణి }		Corporation or guild
రాజకీయ లేఖ్యం }		Public or Royal documents
లౌకిక లేఖ్యం		Private documents
విశుద్ధి పత్ర	రసీదు	Receipt
దాయక	దాయన్	creditor
గ్రాహక		Debtor
జయపత్ర }	డిక్రీ	Decree
కూటలేఖ్య	జల్సాజ్	Forgery
[illegible]		Instigator
[illegible] వ్యవహారము	దీవాని	civil cases
[illegible] వ్యవహారము	ఫౌజ్దారీ	Criminl cases
ప్రకాశ తస్కరము	సర్కా-బిల్జబర్	Robbery
నృపద్రోహ		Treason Sedition
స్త్రీ సంగ్రహణ		adultery
సభ్యులు } సభాసదులు }		assessors
ప్రాడ్వివాక అధికృత అధ్యక్ష ధర్మస్థ [illegible] }	హాకిం	Judge
న్యాయ సభ	అదాలత్	Court of justice]
ముద్ర	సమన్	Summons or warrant
		Plaint
పూర్వ పక్ష వాదము }	దావా	Writtenstatement or answer]
ఉత్తరము ప్రతిపక్షము }	జవాబ్దావా	
కార్యార్థి	ముద్దయి	Plantiff
ఉత్తరసాక్షి	సమాయి షహాదతు	Heresay or Evidence
నిర్ణయము	ఫైసలా	judgement or Verdict
ప్రాడ్న్యాయము	నజీరు	Precedent or privious decision

సమకాలికాభిప్రాయములు

సంస్థాన ప్రజల హక్కులు

బట్లరు కమిటీ రిపోర్టు ప్రకారము ఏ సంస్థానమునందైనను అక్రమపు పరిపాలన జరిగినప్పుడు బ్రిటిషు గవర్నమెంటువారి సర్వాధికార మంగీకరించి సంస్థానాధీశులు సంజాయిషీ యివ్వవలెనని సూచించిరి. ఇండూరు సంస్థానము దుష్పరిపాలన వలన రాజుగారిని పదభ్రష్టుని గావించుటయు పాశ్చాత్య ఖండమున సంచపంచలబడి దిరుగుటయు లోక విదితమే. భరతపూరు సంస్థానములో లెక్కలు డొక్కలు సరిలేనందున ఇండియా గవర్నమెంటువారు మందలించిరి. బ్రిటిషు సార్వభౌమునకైనను స్వంత ఖర్చుల విషయమై కొన్ని నియమములు గలవు. సంస్థానాధీశులకు వారి సంస్థానపు బొక్కసము మీద సంపూర్ణ స్వాతంత్ర్యముగలదు. దిక్కు దివాణమున లేక వారి యిచ్చవచ్చినట్లు కుక్కలమీద, గుర్రముల మీద ఏనుగుల మీద, వేటల మీద మోటారుల మీద అవి ఇవి యననేల సకల ఖర్చులు జమా ఖర్చులు లేకయే వాడుకొన వచ్చును. ఈ కారణమున్ను పురస్కరించుకొనియే చేంబరు అఫ్ ప్రిన్సెసులో మాట్లాడుచు వైస్రాయిగారు ఈ సంస్థానాధీశుల అమితవ్యయాధికారము ఖండించికొంత నొక్కి ఏ ఖర్చులకైనను కొంత హద్దు పద్దు లుండవలెనని సూచించిరి. ఈ విషయమే కన్హాయిలాల్ గాబా గారు పాతాలజీ అఫ్ ప్రిన్సెస్ అనెడి పుస్తకములో, నైజాం గారి సంవత్సరపు సాదరు ఖర్చుము నూటికి 9 రూపాయలు. ప్రాప్తికి వడ్డీకిచ్చిచో నావడ్డీ రాబడి వలననే వైస్రాయి గారి-ని వారి కార్య నిర్వాహకవర్గమునారికిని కలకాలము వేతనముల నిచ్చుచుండ వచ్చునని వ్రాసినట్టు పత్రికలలో ప్రకటింపబడినది. సంస్థానాధీశుల రాజ్యములలో ఉద్యోగ నజరానాల క్రింద విశేష రాబడి వచ్చుచున్నది. ఇదంతయు సంస్థానాధీశుని యొడిలోనే పడును. ఈ మధ్య నైజాము గారికి నీ నజరానాల స్వీకరించు ఆశ మెండగుటచే బ్రిటిషు గవర్నమెంటు వారి మందలింపులకు పాల్పడి Departmental Heads ప్రభుత్వ శాఖాధికారులను యూరోపియనులనే కొందరిని నియమింపవలసి వచ్చినది. బీరారు ఎప్పటికైనను నైజామునకు జెందవచ్చును. బీరారు నైజామునకు లభించిన యెడల బీరారు ప్రజలకు స్వరాజ్య మిచ్చెదనని నైజాము వాగ్దానమిచ్చెను. కాని బీరారు ప్రజలు నైజాము రాష్ట్రములో జేరుటకు సమ్మతించలేదు. తన స్వంత ప్రజల కిప్పుడు స్వాతంత్ర్యమును చేపని నైజాముగారి మాటలను విశ్వసించుట వీలు లేదనిరి.

సంస్థాన ప్రజలెట్టి స్వత్వముల ననుభవించుచున్నారో జూతిము. ప్రజలకు చలన స్వాతంత్ర్యములేదు. ఈ మధ్య మణిలాలు కొఠారి గారిని బ్రిటిషు రాజ్యములోనుండి త్రోసి రాజనిరి. పోనీ యేను రాడ కోటకు వెళ్లగా ఆ సంస్థాన ప్రభుత్వమువారు అక్కడ, పట్టి, పెట్టిరి. కొన్ని రోజులు తిరిగింకు స్వర్గ మనుభవించ భావనగరములో తలదాచు కొన్నట్లున్నది. వాక్స్వాతంత్ర్యమన్ననో శ్రీనివాస శాస్త్రివంటి వాడు ఉదారవాది శిఖామణి కొంకప్పుడు మైసూరులో నుపన్యసింప నుద్యమించినప్పుడు మైసూరు సంస్థానాధీశులు సమ్మతించ కాదనెను. పత్రికా స్వాతంత్ర్యము లేనే లేదు. ఈ మధ్య తిరువాన్కూరు సంస్థానములో నొక పత్రిక రాజకీయ విషయములు చర్చించినంతనే పత్రికను నాపివేయించిరి. మైసూరు సంస్థానములో తగదూరు రామచంద్ర రావుగారు అచ్చాఫీసులు పెట్టుచుండుటయు మైసూరు పోలీసు వారు ప్రెస్సును సర్కారునకు దాఖలు చేయుచుండుటయు అనేక మారులు జరిగినది. మొన్న మొన్నటివరకు తిరువాన్కూరు సంస్థానములో ప్రజా ప్రతినిధి సభలు జరుగుట లేదు. ఇట్టి సభలు జరుపుకొనుటకు నైజాముగారంగీకరించలేదు. సంస్థాన ప్రజలు కాన్ఫరెన్సులను సభలను జరుపవలెనన్న బ్రిటిషు ఇండియాకు వచ్చి జరుపుకొనవలసినదే. ఇన్ని యిక్కట్టుల పాలగుచున్న సంస్థాన ప్రజలు వారి స్వత్వములకు ముందుగా జాగ్రత పడుట అత్యావశ్యకము న్యాయము.

(కృష్ణా పత్రిక)

గాంధీజీ ప్రశంస

ఏ. ఎం. వాడియాగారు సూచించిన విషయములు

భారత తత్వజ్ఞాన మహాసభ కధ్యక్షత వహించిన ఏ. ఎం. వాడియాగారు తమ ఉపసంహారోపన్యాసమునందు గాంధీమహాత్మునిగూర్చి ఇట్లు తెలిపిరి.—

రాజకీయములను నీతి సూత్రములపైని నడిపింపవలెనని రాజకీయ పరిజ్ఞాతలు పలువురాశించుచున్నారు. దానిని ఆచరణలోనికి తేవలెననునది గాంధిమహాత్ముని దృఢసంకల్పమైయున్నది. మన తరమునందలి భారతీయులలో యిట్టి అసాధారణ భావములను వెల్లడించినవాడును ఆత్మగౌరవము పట్ల గాఢతమమగు నభిమానముతో వాని ననుష్ఠానమునకు తెచ్చుచున్నవాడును గాంధిమహాత్ముడొక్కడే. ఇప్పుడు మన దేశీయులలో సమస్త ప్రపంచముయొక్క దృష్టిని ఆకర్షింపగలిగిన బోధకుడు గాంధిమహాత్ముడొక్కడే. భారత తత్వజ్ఞాన సభవారును భారతీయు లందరునుగూడ మహాత్ముని వలన నేర్చుకొనవలసిన ముఖ్యతత్వములగు విషయములు పెక్కులు కలవు. ఈ సభవారు భీతిని త్యజించిననేగాని స్థిరమగు ఫలితమును జేరినిగూడ బడయజాలరు. మనుష్యుని జీవితములో నీతియే ప్రధాన సిద్ధాంతమని మహాత్ముడు నిష్కర్షగా తెలిపియు డె... మూలవిశ్వాస విరుద్ధమగుచున విశాలు... వలన ... లనుకొనపోదము నన్నది ... ముమ్మాటి ... వెల్లడించుటకు ...దులు ... పరుగుటకే కారణమగుచున్నది. ఇది ... లాభకరమే యగును. ... మహాత్ముడు ... హితుడగుట యును ... కార్యములకు బద్ధుడు కాకుండుటయును సహజ ప్రాశస్త్యాకములే యగును. "చరిత్రలను నిర్మించునట్టి పురుషశ్రేష్ఠు లందరిలోను గాంధిమహాత్ముడే శ్రేష్ఠతముడు" అను ప్రశంసకు మహాత్ముడన్నివిధముల అర్హుడే యగును.

దాసబోధ

చిత్రపటాలంకృతము   830 పుటలు

శ్రీ శివాజి చక్రవర్తికొరకు ప్రత్యేకించి మహర్షి శ్రీసమర్థ రామదాసస్వామి రచించిన మహారాష్ట్ర గ్రంథమునకిది తెలుగు వచనము. శ్రీ శివాజి నిత్యము పఠించిన పవిత్రగ్రంథము. ఇందు రాజనీతి వేదాంతము, లోకజ్ఞానము, పరమాత్మని దర్శించు రీతి, మోక్షము, మున్నగు నపూర్వాంశములుగలవు. లోకమాన్య తిలకు, గాంధి, తిలకు మున్నగు మహాత్ములు పఠించిన గ్రంథ రాజము. మానవ జీవితమునకీ గ్రంథరాజము సర్వవిధముల మార్గదర్శకము కాగలదు. ఇందులేని అంశములేదు. కాకతీయ గ్రంథమాలలో నిది నాలుగవ కుసుమము. వెల పోస్టేజీకాక రు 4—8—0 లు మాత్రమే. కొలది ప్రతులే గలవు త్వరపడవలయువారు. కాకతీయ గ్రంథమాల, వరంగల్లు.అని వ్రాయవలెను.

గోలకొండ బుక్ డిపో

౧ రైతుల నిర్ణయ మంజరిక	౧-౮-౦
౨ సం సూక్తి సంగ్రహము	౦-౫-౦
౩ పంచముల చరిత్ర	౦-౬-౦
౪ భారతీయ స్త్రీ ధర్మములు	౧-౪-౦

ఈ నాలుగు గ్రంథములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ జేడికంటి రామకథలు 3 బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయవ్యాధి ౫ కృష్ణాలహరి మొత్తము ఒక రూపాయి పుస్తకములుచితముగ నివ్వబడును. తపాల ఖర్చులు వేరు.

కొత్త కుబూలియ్యతులు సూచికి రు 3 లు,

గోలకొండ బుక్ డిపో

౧౧౦౦, ప్రూపుబజారు హైద్రాబాదు (దక్కన్

హిందూ విలాస బ్రాహ్మణ హోటలు
అమ్రుత్ గంజ్ హైదరాబాదు

విశాలమైనగదులు, పరిశుభ్రము, రుచికరమగు భోజనము నగరమునకు మధ్యన ఆసుపత్రి, విద్యాలయములు, పాఠశాలలు, మార్కెటు, బజారు మొదలగునవి అందుబాటులో గలవు. ఒకసారి దర్శించిన అన్నియు విశదము కాగలదు. ధరలు అతిచౌక. వ్రాసిన వివరములు తెలుపగలను.

మేనేజరు

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 జీ. ఆర్. మూర్తి&బ్రదర్స్ మేకర్స్ & స్టోరికీపర్స్ గౌలిగూడ

2 నా. శారీశంకరప్ప రెసిడెన్సీబజారు

ఠీటీ ధర్మాచార్యులుగారు భువనగిరి జి|| నల్లగొండ

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనత్వము పోగొట్టును

బిడ్డలకు బలము నిచ్చి

సౌఖ్యము కలిగించును

ఒక బుడ్డి వెల ౧ రూపాయి

పోస్టు ఖర్చులు ౫ అణాలు

ఎల్ల చోటులందును దొరకును

K. T. DONGRE & Co,
GIRIGAUM, BOMBAY

గోలకొండపత్రిక

ప్రూపు బజారు హైద్రాబాదు దక్కన్.

సంవత్సరము చందా

	రు. ౭-౦-౦
అర్ధ ,,	౩-౧౨-౦
విడి పత్రిక	౦-౦-౪

అమృతాంజనము జేయుచున్నది

ఇండియను పీనల్ కోడుయొక్క ౪౮౨,౪౮౩,౪౮౬, సెక్షనుల ప్రకారమును ౧౮౮౯,వ సం. ౪వ నెంబరు వర్తకపు నాణ్యముల ఆక్టుయొక్క ౩, ౭ సెక్షనుల ననుసరించియు మద్రాసు నగరములోని అమృతాంజనము ఆఫీసు మేనేజరులు నేలంనందలి జయలక్ష్మి మెడికల్ హాలు యొక్క ఎస్. కె. నా... అనారోగ్యమునకు ప్రసిద్ధిగాంచిన అమృతాంజనము (అమృతాంజనము పేరుతో) నొక ...ముగా తయారుచేసి విక్రయించెనని దావాతెచ్చిరి మద్రాసువారికి సంఘ సహాయ కార్యదర్శి యొక్కయు ఇతరులయొక్కయు సాక్ష్యములు ... విచారణ సబ్ మెజిస్ట్రేటుగారిచే వినబడెను ... నేరము రుజువయ్యెను అతడు జుర్మానా కట్టుటకు ... రూపాయిలు రెండు మ్యాజిస్ట్రేటు ... మెజిస్ట్రేటు గారాజ్ఞాపించిరి

Printed and Published by G. Ramakrishna Reddy at Golakonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakishna Redy.